# కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి



తుమ్మడంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

## బీఆర్‌ఎస్‌తోనే మహిళల సంక్షేమం

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

త్రిపురారం, నవంబర్ 19: మహిళా సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. ఆదివారం మండలంలోని దుగ్గెపల్లి, జి.అన్నారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగుల వద్దకు వెళ్లి ఆమె ఓట్లను అభ్యర్థించారు. బాలికల కోసం ప్రత్యేకంగా బాలికల గురుకుల పాఠశాలలు, డిగ్రీ, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి మూడోసారి సీఎంగా కేసీఆర్‌ని నిలబెట్టే బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా బీఆర్‌ఎస్ హయాంలో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు నోముల భగత్ అని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, మహిళ అధ్యక్ష, కార్యదర్శులు ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ, మాజీ మహిళా అధ్యక్షురాలు పులిజాల జ్యోతి, చింతల నాగమణి, చంద్రకళ, సైదులుతో పాటు మహిళలు పాల్గొన్నారు.

### పేదల పక్షపాతి బీఆర్‌ఎస్

నిడమనూరు: పేదల పక్షపాతి బీఆర్‌ఎస్ అని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ సతీమణి నోముల భవాని అన్నారు. ఆదివారం మండలంలోని తుమ్మడంలో భగత్‌కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు. డెబ్బై ఏండ్లలో లేని అభివృద్ధి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో రెండేండ్లలో చేసి చూపించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదేనన్నారు. ఎంపీపీ బొల్లం జయమ్మ, ఎంపీటీసీ పెదమాం యాదయ్య, బీఆర్‌ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కళావతి, పెదమాం మైసమ్మ, ఆర్య, రావుల గోవింద్, చింతపల్లి వెంకన్న, పైసా సుధాకర్ రెడ్డి, బొక్కల్ వెంకన్న, రెమడాల వంశీ, నరేష్, కోటేష్, మహేందర్, శ్రీను, రాంబాబు, కృష్ణ, నరేష్, నాగయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.



బెజ్జికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

## నాగార్జునసాగర్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

- ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 19: నాగార్జునసాగర్‌లో మరోసారి బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం త్రిపురారం మండలంలోని బెజ్జికల్, సత్యనారాయణపురం, అంజనపల్లి, రాగడప గ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సంపత్‌కుమార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని అనారు. కాంగ్రెస్ పార్టీలు నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని హెచ్చరించారు. రైతు బీమా, రైతుబంధు, వంటి పథకాలతో రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేసీఆర్ వైపే ప్రజలంతా ఉన్నారని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. రైతులంతా కాంగ్రెస్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆయన అన్నారు. కారు గుర్తుకు ఓటేసి భగతకుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్, మహిళ మాజీ అధ్యక్షురాలు బైరెడ్డి కవిత, రైతు బంధు సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్, ఇండ్ల నాగరాజు, బాల్తి శ్రీనివాస్, వెంకన్న, ఎల్లేష, ఇంజం రాంరెడ్డి, బైరెడ్డి నర్సిరెడ్డి, కిషన్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

## నోముల భగత్ గెలుపు కోసం ప్రచారం

త్రిపురారం, నవంబర్ 19: బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు కోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని 268వ బూత్‌లో నిడమనూరు మార్కెట్ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి నోముల భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు మెంబర్ కొల్లి రాము, సయ్యద్, వెంకన్న తదితరులున్నారు.



నిడమనూరులో ప్రచారం నిర్వహిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య

- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు



గుర్రంపోడులో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

గుర్రంపోడు, నవంబర్19: అభివృద్ధి కొనసాగాలంటే కేసీఆర్ మరోమారు సీఎం కావాలని అని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం మండలంలోని తేనెపల్లి తండా, తేనెపల్లి, ముల్కలపల్లి, పోచంపల్లి, ఉట్లపల్లి, వెంకటాపురం(ఎస్), సుల్తాన్‌పురం, పాశం వారిగూడెం, చింతగూడెం, కాల్వపల్లి, మొండికానిగూడెం, పాల్వాయి, కట్టవారిగూడెం, గుర్రంపోడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు బోనాలు, డప్పుచప్పుళ్లతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల గురించి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 24 గంటల కరెంటు ఇస్తుందని తెలిపారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉన్నాడో ఆలోచించాలని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. 11 సార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలు తప్పవని హెచ్చరించారు. దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ యే అన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమం కోసం వివిధ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కేసీఆర్ మూడో సారి ముఖ్య మంత్రి అయిన వెంటనే రూ.400కే గ్యాస్ సిలెండర్, వితంతు, వృద్ధాప్య పెన్షన్ల పెంచుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ ఆరిగి పెద్దులు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీధనంజయ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్య క్షుడు వెలుగు రవి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు ఎల్ఎన్‌రెడ్డి, పోలేని ముత్యాలు, దైదా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు వడిత్య రజితనాగరాజు నాయక్, మండలి దీపరాములు, బచ్చనబోయిన రేణుకశ్రీనివాస్, వాడపల్లి రంగమ్మ చంద్రమౌళి, పాశం అలివేలమ్మగోపాల్ రెడ్డి, పాల్వాయి కరుణశీనయ్య, దుండిగళ్ల పద్మ వెంకటేశ్వర్లు, చాడ చక్రవర్తి, ఉట్లపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మల్లోజు శ్రీనివాసాచారి, మేకల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలు

హాలియా : రాష్ట్రంలో, కేంద్రంలోనూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండు తోడు దొంగలు అని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఆదివారం అనుముల, తిరుమలగిరి సాగర్, పెద్దవూర మండలాలకు చెందిన బీజేవైఎం నాయకులు మేకల సతీష్, శేఖర్, వాడపల్లి వినయ్, సింగారపు శ్రీనివాస్, మట్టపల్లి శివ, మర్రి వెంకటయ్యతో పాటు 100మంది యువకులు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ, పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ వెనుకబాటుకు జానారెడ్డి, కాంగ్రెస్ పార్టీయే కారణమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం అంటే ప్రజలు కరెంట్ కష్టాలను కొనితెచ్చుకోవడమేనని హెచ్చరించారు. కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భగత్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, సాదం సంపత్‌కుమార్,హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, సర్పంచ్ లింగయ్యయాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు రవినాయక్,లింగారెడ్డి, కర్నాటి మునిరెడ్డి, మాజీ ఎంపీపీ ఏడుకొండల్, పంగ లక్ష్మణ్, బోయ నరేందర్‌రెడ్డి, హైమద్ అలీ, యూత్ అధ్యక్షుడు సైదులు, నడ్డి సత్యం, రవినాయక్, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

### కేకే తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు..

పెద్దవూర: మండలంలోని కేకే తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్య క్షుడు రమావత్ సక్రునాయక్, రమావత్ వేణునాయక్ అదే విధంగా మండలంలోని బట్టుగూడెం, ఈదలగూడెంకు చెందిన 15మంది కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపోడులో ప్రచారానికి హాజరైన ప్రజలు



గుర్రంపోడులో బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



అనుములలో గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్‌కుమార్

## కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

- ప్రచారంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌పై దాడి

దామరచర్ల, నవంబర్ 19 : మిర్యాలగూడ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ఆదివారం మండలంలోని కేజేఆర్ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ప్రచారం చేస్తుండగా ప్రచార రథంపై ఉన్న శంకర్ నాయక్‌తో బత్తుల వర్గం వాగ్వాదానికి దిగింది. రథం పైనుంచి దిగిపోవాలంటూ ఆయనను నెట్టివేశారు. ఈ క్రమంలో శంకర్‌నాయక్ వెంట ఉన్న ఆయన అనుచరులు తిరగబడటంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మనస్తాపానికి గురైన శంకర్‌నాయక్ ప్రచారరథం దిగి వెళ్లిపోయారు. ప్రచారంలో ఇరు వర్గాలు ఘర్షణ పడడంతో బత్తుల తన ప్రచారాన్ని అర్ధాంతరంగా ముగించుకొని వెళ్లిపోయారు. కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. టిక్కెట్ల విషయంలోనూ ఇరు వర్గాలు పోటీ పడ్డాయి. పార్టీ అధిష్టానం బత్తుల లక్ష్మారెడ్డికి టికెట్ ఖాయం చేయడంతో పాటు అందరూ కలిసి ప్రచారం చేయాలని ఆదేశించడంతో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ మూడు రోజులుగా బీఎల్ఆర్ వెంట ప్రచారంలో పాల్గొంటున్నారు.